




# కరపత్రం

SINCE 2014

మంగళవారం ఏప్రిల్ 29 2025 సంపుటి :0 సంచిక :197 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు :4


## విశాఖ-గోదావరి ఎక్స్‌ప్రెస్‌లో చోరీ



2లో

## పాతబస్తీలో ఈడీ సోదాలు

- పాతబస్తీలోని యాకుత్‌పురా, సంతోష్‌నగర్‌లో ఈడీ అధికారులు సోదాలు చేశారు.
- భూదాన్ భూముల వ్యవహారంలో ఈ తనిఖీలు చేపట్టారు.



2లో

## గ్రూప్-1 నియామకాలపై అప్పీలు దాఖలు చేసిన టీజీపీఎస్సీ

- తెలంగాణలో గ్రూప్-1 నియామకాలను తాత్కాలికంగా నిలిపివేయాలంటూ హైకోర్టు సింగిల్ బెంచ్ ధర్మాసనం జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను సవాల్ చేస్తూ టీజీపీఎస్సీ అప్పీలు దాఖలు చేసింది.



2లో

# నేను సీఎం అయిన రెండో రోజే గుండెపగిలిన కెసిఆర్



- అక్కసు వెళ్లగక్కేలా కెసిఆర్ ఎల్కతుర్తి ప్రసంగం
- బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు
- మ్మెల్యేలదే కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత
- నమ్ముకున్న వారికే పదువులు వస్తాయి
- జానారెడ్డి నివాసంలో సిఎం రేవంత్ చర్చలు

తాను సీఎం అయినా రెండో రోజే కేసీఆర్ గుండె పగిలిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో గులాబీ బాస్ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రసంగంలో పసలేదని.. ప్రభుత్వంపై ఆయన అక్కసంతా వెళ్లగక్కారని విమర్శించారు. కేసీఆర్ పదేళ్లలో రాష్ట్ర ఖజానా ఖాళీ చేసి మాపై నిందలు వేస్తున్నారని ఫైర్ అయ్యారు. కేసీఆర్ ఎన్ని చెప్పినా.. బీఆర్ఎస్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ అభద్రతాభావంతో మాట్లాడారన్నారు. కేసీఆర్ ప్రసంగంలో స్పష్టతే లేదన్నారు. మా పిల్లలనే అసెంబ్లీలో ఎదుర్కొలేక పోతున్నారని కేసీఆర్ అంటున్నారు.. వాళ్ళ పిల్లలు అని తెలిశాక మరీ అసెంబ్లీకి ఎందుకు పంపిస్తున్నారని కౌంటర్ ఇచ్చారు. మేం కక్ష సాధింపు చర్యలకు దిగమని.. తాను ఇంకో 20 ఏండ్లు రాజకీయాల్లో ఉంటానని తెలిపారు. కేటీఆర్ కేసు అయినా.. ఫోన్ ట్యాపింగ్ కేసు అయినా చట్టపరంగానే ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ మాదిరిగా చట్టానికి వ్యతిరేకంగా కేసులు పెట్టి జైల్లో వేయించమన్నారు. బీఆర్ఎస్ నేతల అరెస్టులపై డిమాండ్లు వస్తున్నాయని.. కానీ చట్టప్రకారమే నడుచుకుంటామని తెలిపారు.

పేజి 2లో



## తెలంగాణకు తీరని అన్యాయం చేసింది కేసీఆరే: ఉత్తమ్

కాంగ్రెస్ పార్టీకి ఉమ్మడి నల్గొండ జిల్లా కంచుకోట అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.

నల్గొండ: కాంగ్రెస్ పార్టీకి ఉమ్మడి నల్గొండ జిల్లా కంచుకోట అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. భవిష్యత్‌లోనూ కాంగ్రెస్‌ను సమర్థంగా నడిపించే నేతలు ఈ జిల్లాలో ఉన్నారని చెప్పారు. నల్గొండ కలెక్టరేట్‌లో అదనపు బ్లాక్ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నల్గొండ పట్టణాన్ని మంత్రి కోమటిరెడ్డి అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని కితాబిచ్చారు.
“గత భారాస ప్రభుత్వం నల్గొండ జిల్లాను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. డిండి, ఏదుల ప్రాజెక్టులను కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు.

మిగతాది 2లో

## కేసీఆరే తెలంగాణకు విలన్‌గా మిగిలిపోతారు: మహేశ్‌కుమార్ గౌడ్



హైదరాబాద్: తక్కువ సమయంలో ఎక్కువ ప్రజాధనం దోచుకుంది కేసీఆరేనని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఆదివారం ఎల్కతుర్తిలో జరిగిన భారాస రజతోత్సవ సభలో కాంగ్రెస్‌పై కేసీఆర్ చేసిన విమర్శలపై ఆయన స్పందించారు. గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు.
“ప్రాజెక్టులు, భూముల పేరిట దోచుకొని రాష్ట్రాన్ని అప్పుల పాలుజేశారు. దూరదృష్టి, ఆలోచన లేకుండా ఇబ్బడిముబ్బడిగా అప్పులు తెచ్చారు. పలాయనం చిత్తగించిన వ్యక్తి.. కాంగ్రెస్ గురించి మాట్లాడుతున్నారు. దొంగ పాస్‌పోర్టులు సృష్టించి విదేశాలకు పంపిన చరిత్ర కేసీఆర్‌ది.


## పహల్గాం ఉగ్రదాడి ఘటన.. పార్లమెంట్ ప్రాంగణంలో కీలక భేటీ



2లో

పహల్గాం ఉగ్రదాడి తో దేశమంతా దిగ్భ్రాంతికి గురైంది. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దాయాదికి గుణపాఠం చెప్పేందుకు భారత్ సిద్ధమవుతోంది. ఈ తరుణంలో పలు కీలక భేటీలు జరుగుతున్నాయి. తాజాగా పార్లమెంట్ ప్రాంగణంలో రక్షణ వ్యవహారాలపై స్టాండింగ్ కమిటీ సమావేశమైంది. దీనికి ఎంపీలు రాధా మోహన్ సింగ్, రాహుల్ గాంధీ, విష్ణుపాల్ రే, జగన్నాథ్ సర్కార్, శక్తి సింగ్ గోహిల్, సంజయ్ సింగ్ తదితరులు హాజరయ్యారు.
ఈరోజు ఉదయం ప్రధానమంత్రి నరేంద్రమోదీతో రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ భేటీ అయ్యారు.

## ఉగ్రవాదుల లొకేషన్ నాలుగుసార్లు గుర్తించిన సైన్యం: కొనసాగుతున్న వేట..!



మిగతాది 2లో

# విడతల వారీగా అందరికీ ఇందిరమ్మ ఇళ్లు

- మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ పాల్గొనడం.
- పటిష్ఠమైన భూభారతి చట్టాన్ని ప్రభుత్వం తయారు చేసినట్టు ప్రకటించడం.
- రైతులను ఇబ్బంది పెట్టకుండా చట్టాన్ని అమలు చేయాల్సిన బాధ్యత అధికారులదని స్పష్టం.
- ప్రతి అధికారి కూడా రైతు కుటుంబాల నుంచే వచ్చినవారని గుర్తు చేయడం.
- రైతుల సమస్యలను సానుభూతితో పరిష్కరించాలని మంత్రుల సూచన.



మిగతాది 2లో

## చలి వేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా జడ్జి



**నిజామాబాద్ కరపత్రం ప్రతినిధి ఏప్రిల్ 28 :**
నిజామాబాద్ జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా జడ్జి భరత లక్ష్మీ సోమవారం ఉదయం చలి వేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు వేసవిలో పట్టెడు అన్నం కన్న గుటికెడు నీళ్లు మంచిదని జిల్లా నలుమూల నుండి కోర్ట్ కు కక్షిదారులు వస్తారని అందుకే జిల్లా న్యాయ సేవా సంస్థ ద్వారా చలి వేంద్రం ఏర్పాటు చేసామని అన్నారు. ఇక్కడకు వచ్చే వారు అందరు సద్వినియోగ పరచుకోవాలని అన్నారు. ఈ కార్య క్రమం లో కుటుంబ కోర్ట్ జడ్జీ అశాలత, రెండవ అదనపు జిల్లా కోర్టు జడ్జి శ్రీనివాస్, న్యాయ సేవా సంస్థ కార్యదర్శి ఉదయ్ భాస్కర్ రావు, జూనియర్ సివిల్ జడ్జి గోపి కృష్ణ మేజిస్ట్రేట్ లు కుష్బూ ఉపాధ్యాయ, శ్రీనివాస్ రావు, హరికుమార్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. సాయ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మాణిక్ రాజు.జి.పి.అమిదల సుదర్శన్ సీనియర్ జూనియర్ న్యాయ వాదులు కాక్షి దారులు న్యాయ సేవా సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల క్షేత్రస్థాయి పరిశీలన పెద్ద శివనూర్



**మెదక్ జిల్లా చేగుంట ఏప్రిల్ 28 కరపత్రం ప్రతినిధి**
మెదక్ జిల్లా చేగుంట మండలం పెద్ద శివ నూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల క్షేత్రస్థాయి పరిశీలన చేగుంట ఎంపీ ఓ ప్రశాంత్ ఆధ్వర్యంలో పెద్ద శివనూర్ గ్రామంలో పరిశీలన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ ప్రశాంత్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు అన్నం ఆంజనేయులు ముదం నాగరాజ్ తలారి మహేందర్ అప్పల శ్రీనివాస్ ఎర్ర సిద్ధ రాములు ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో పడి వ్యక్తి మృతి

**చేగుంట ఏప్రిల్ 28,కరపత్రం ప్రతినిధి**



చేగుంట మండలం బోనాల కొండాపూర్ గ్రామము చెందిన బుర్కా హర్షవర్ధన్ (17) ఈరోజు వారి కులస్తుల దశదినకర్మ కార్యక్రమంలో భాగంగా గ్రామ పెద్ద చెరువు నందు స్నానాలు చేస్తుండగా మధ్యాహ్నం ఒకటిన్నర గంటల సమయంలో ప్రమాదవశాత్తు చెరువు లో కాలుజారి నీటిలో మునిగిపోయినాడు,వెంటనే నీటిలో నుండి బయటకు తీయగా అపస్మారక స్థితిలో ఉండగా వెంటనే నార్సింగి చారి హాస్పిటల్ కి తీసుకువెళ్లగా అక్కడ డాక్టర్ పరీక్షించి మార్గమధ్యంలో నే చనిపోయినాడు అని తెలిపినాడు ఇట్టి విషయంలో కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్ ఐ జి,చైతన్య కుమార్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించరు

## అంబర్ పేట అలీకేఫ్ నుంచి వరంగల్ సభకు కదిలిన గులాబీ దండు

**అంబర్పేట్ ఏప్రిల్ 28 కరపత్రం ప్రతినిధి**



వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు అంబర్ పేట డివిజన్ అలీ కేఫ్ నుంచి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబోలు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. సీనియర్ నాయకులు రామారావు యాదవ్, లింగారావు, నాగనూరి రమేష్, ఎండి నహీం, దేవేందర్, దయాకర్, సురేష్ గౌడ్, నగేష్ ముదిరాజ్, మల్కేష్ యాదవ్ తదితరులతో పాటు 200 మంది బస్సులు, కార్లలో వరంగల్ కు బయలుదేరారు. అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ నేతృత్వంలో పార్టీ శ్రేణులు "జై తెలంగాణ", "జై కేసీఆర్" నినాదాలతో ప్రాంతాన్ని మార్మోగించారు. కార్లు, బస్సుల్లో శ్రేణులు ఊరేగింపుగా వరంగల్ సభకు వెళ్లారు. మాజీ హెరీం శాఖ మంత్రి మహమూద్ అలీ జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ... ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని, మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారం దిశగా, ప్రజల సమస్యలపై పోరాటం చేస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# విడతల వారీగా అందరికీ ఇందిరమ్మ ఇళ్లు

మొదటిపేజీ తరువాయి

**ప్రభుత్వం 20 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకున్నదని వెల్లడించడం.**
**తొలి విడతలో అత్యంత పేదవారికి ప్రాధాన్యత ఇస్తామని హామీ.**
ఎల్కతుర్తి: పటిష్ఠమైన భూభారతి చట్టాన్ని ప్రభుత్వం తయారు చేసిందని, రైతులను ఇబ్బంది పెట్టకుండా సక్రమంగా అమలు చేసే బాధ్యత అధికారులదేనని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి అధికారి కూడా రైతు కుటుంబం నుంచే వచ్చినవారే ఉంటారు. వారి కష్టాలు తెలుసు కాబట్టి వాళ్లను ఇబ్బంది పెట్టకుండా సమస్య పరిష్కరించాలి. ఈ ప్రభుత్వం 20 లక్షల ఇళ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుంది. తొలి విడతలో అత్యంత పేదవారికి ప్రాధాన్యత ఇస్తున్నాం. విడతల వారీగా అందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం." అని అన్నారు.

## తెలంగాణకు తీరని అన్యాయం చేసింది కేసీఆరే: ఉత్తమ్

మొదటిపేజీ తరువాయి

ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను పదేళ్లపాటు కేసీఆర్ పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం మళ్లీ పని ప్రారంభించిన కొన్ని రోజులకే దురదృష్టవశాత్తు ప్రమాదం జరిగింది. ఇప్పటికైనా ఎస్ఎల్‌బీసీని పూర్తి చేసి తీరుతాం. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు నల్గొండ జిల్లా నాయకులం ముక్తకంఠంతో మద్దతు తెలుపుతున్నాం.
ప్రాజెక్టులకు భూసేకరణ విషయంలో ప్రజలు సహకరించాలి. రైతులను ఒప్పించిన తర్వాతే ప్రాజెక్టులకు భూసేకరణ చేస్తాం. డిండి ఎత్తిపోతల పథకాన్ని సంస్థాన్‌నారాయణపురం, చౌటుప్పల్ వరకు పొడిగిస్తాం. పూడిక వల్ల ఎస్ఆర్ఎస్పీ ప్రాజెక్టు నీటినిల్వ సామర్థ్యం తగ్గింది. ఎస్ఆర్ఎస్పీ ఫేజ్-2 పనులను పూర్తి చేస్తే.. ఉమ్మడి నల్గొండ జిల్లాకు నీటి సమస్య తీరుతుంది. సాగునీటి రంగంలో రూ.1.81 లక్షల ఖర్చు చేసి, భారాస నేతలు జేబులు నింపుకొన్నారు. భారాస నేతల కమీషన్ల కక్కుర్తి వల్లే, రూ.లక్ష కోట్లకుపైగా ఖర్చు చేసిన కాళేశ్వరం నాణ్యత లోపించి మూడేళ్లలోనే కూలిపోయింది. రాష్ట్రాన్ని తాకట్టుపెట్టి.. అప్పులు చేసి కాళేశ్వరం పేరిట రూ. లక్ష కోట్లు ఖర్చు చేశారు. మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలు పనికిరావని ఎన్‌డీఎస్ఏ చెప్పింది. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలు సరిపోతాయని ఒప్పుకొని రాష్ట్రానికి కేసీఆర్ తీవ్ర అన్యాయం చేశారు. కానీ, తెలంగాణకే 500 టీఎంసీలు కేటాయించాలని ఈ ప్రభుత్వం పోరాడుతోంది" అని ఉత్తమ్ అన్నారు.

కేసీఆర్.. సోనియా ఆశీస్సులు తీసుకోలేదా?: కోమటిరెడ్డి

'తెలంగాణ ఇచ్చిన దేవత సోనియాగాంధీ అని కేసీఆర్ అనలేదా?' అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. ఇప్పుడు ఆయనే.. తెలంగాణ విలన్ కాంగ్రెస్ పార్టీ అని దారుణంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. "తెలంగాణ ఇచ్చినప్పుడు కుటుంబ సమేతంగా వెళ్లి సోనియాగాంధీ ఆశీస్సులు తీసుకోలేదా? హైదరాబాద్‌తో కూడిన తెలంగాణను సోనియాగాంధీ ఇచ్చారని అసెంబ్లీలో కేసీఆర్ అనలేదా? ఇచ్చిన ప్రతి హామీని ఈ ప్రభుత్వం క్రమక్రమంగా నెరవేరుస్తోంది. కేసీఆర్ పదేళ్లు అధికారంలో ఉండి రూ.10వేల కోట్లు దోచుకుతిన్నారు. ధరణి పోర్టల్ తీసుకొచ్చి వేల ఎకరాలు ఆక్రమించుకున్నారు. మంత్రులు, అధికారుల ఫోన్లు ట్యాపింగ్ చేయించి.. అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. పదేళ్లు పాలించిన కేసీఆర్.. ఉద్యోగులకు సరిగా జీతాలు కూడా ఇవ్వలేదు" అని విమర్శించారు.

## ఉగ్రవాదుల లొకేషన్ నాలుగుసార్లు గుర్తించిన సైన్యం: కొనసాగుతున్న వేట..!

మొదటిపేజీ తరువాయి



పహల్గాం ఉగ్రవాదుల కోసం భద్రతా దళాల వేట తీవ్రస్థాయిలో జరుగుతోంది. ఇప్పటికే ఆ నలుగురి లొకేషన్లను నాలుగుసార్లు ట్రాక్ చేయగా.. వారు త్రుటిలో తప్పించుకొన్నారు. ఒకసారి భద్రతా దళాలు.. ఉగ్రవాదులకు మధ్య కాల్పులు కూడా చోటుచేసుకొన్నాయి.
దక్షిణ కశ్మీర్లోని అడవుల్లో దళాలు పలు సందర్భాల్లో వారికి అత్యంత దగ్గరగా వచ్చాయని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక పేర్కొంది. ముఖ్యంగా స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్ ఎప్పటికప్పుడు వారి లొకేషన్లను గుర్తిస్తున్నారు. "ఎలుకా పిల్లి ఆటలా సాగుతోంది.. వారు మా కనుచూపు మేరలోకి వచ్చినా.. కాల్పులు జరిపి తప్పించుకొంటున్నారు. ఇక్కడ అడవులు అత్యంత చిక్కగా ఉన్నాయి. మనకు కనిపిస్తున్నా.. ధ్రువీకరించుకోవాల్సి ఉంటుంది. వారిని పట్టుకొని తీరతాం. కొన్ని రోజులు మాత్రమే మిగిలిఉంది" అని ఓ సైనిక అధికారి పత్రికల వద్ద వ్యాఖ్యానించారు.

**వారి లొకేషన్లు ఇలా..**

ఉగ్రవాదులను తొలుత అనంతనాగ్‌లోని పహల్గాం తెహస్లీ వద్ద గుర్తించారు. కానీ, దళాలు అక్కడికి చేరేలోపు వారు చిక్కటి అడవుల్లోకి పారిపోయారు. ఆ తర్వాత కుల్గాం అడవుల్లో వారి కదలికలు కనిపించాయి. అక్కడికి చేరుకొన్న భద్రతా దళాలపై కాల్పులు జరిపి పారిపోయారు. అనంతరం తిరిగి త్రాల్ కొండల్లో వారు ఉన్నట్లు దళాలు గుర్తించాయి. అక్కడి నుంచి వారు జారుకొన్నాక కొకెర్నాగ్‌లో లొకేషన్ బయటపడింది. వారు ప్రస్తుతం ఈ ప్రాంతం చుట్టుపక్కలే ఉండొచ్చని చెబుతున్నారు. ఒక గ్రామంలోని ఇంట్లో వారు రాత్రి భోజనానికి వెళ్లగా అక్కడికి దళాలు చేరుకోవడంతో.. ఆహారం తీసుకొని వారు పారిపోయినట్లు సైనికాధికారి వెల్లడించారు.
ప్రస్తుతం ఉగ్రవాదులు తమకు అవసరమైన నిత్యావసరాల సేకరణలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. సాధారణంగా వీరు గ్రామాల సమీపంలోకి వెళ్లినప్పుడు అక్కడ ఉండే స్థానిక సహాయకులను సంప్రదించి అడవుల్లోకి ఆహారం తెప్పించుకొంటారు. ఆ సమయంలో దళాలకు హ్యూమన్ ఇంటెలిజెన్స్ లభిస్తుంది. కానీ వీరు చాలా అప్రమత్తంగా ఉన్నారని అధికారులు చెబుతున్నారు.
ఉగ్రవాదులు కిష్ట్‌వార్ ప్రాంతంలోకి ప్రవేశిస్తే.. భద్రతా దళాలకు సమస్యలు రావొచ్చని భావిస్తున్నారు. ఇక్కడి పర్వతాలు పహల్గాం వైపు శిఖరాలతో కలిసి ఉంటాయి. తక్కువ మంచు ఉండటంతో.. ఉగ్రవాదులు అక్కడి నుంచి వారు చిక్కటి అడవులు ఉన్న జమ్మూ ప్రాంతంలోకి ప్రవేశించడానికి అవకాశం లభిస్తుంది.
ప్రస్తుతం ఆర్మీ, సీఆర్పీఎఫ్, జమ్మూకశ్మీర్ పోలీసులు పహల్గాం చుట్టుపక్కల అడవులను జల్లెడ పడుతున్నారు. ఉగ్రవాదులు బైసరన్ లోయలో కొందరు సందర్శకుల నుంచి మొబైల్ ఫోన్లు లాక్కొన్నారు. తమ వారితో మాట్లాడేందుకు వాటిని వాడొచ్చన్న అనుమానాలు ఉండటంతో టెక్నికల్ ఇంటెలిజెన్స్ బృందాలు అత్యంత అప్రమత్తంగా ఉన్నాయి.

# నేను సీఎం అయిన రెండోరోజే గుండెపగిలిన కెసిఆర్

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర పథకాల ప్లానింగ్ కే సరిపోయిందని.. ఇకపై పథకాల గ్రౌండింగ్ పై ఫోకస్ పెడతామని చెప్పారు. కేసీఆర్ మాదిరిగా లాంఛింగ్.. క్లోజింగ్ స్కీములు ఉండవని.. ఏదైనా ఒక పథకం ప్రారంభిస్తే అర్హులకు అందేవరకు పని చేస్తానని అన్నారు. రేవంత్ రెడ్డి చెప్పింది చేస్తాడు అనే నమ్మకం కలిగేలా పని చేస్తానని పేర్కొన్నారు. ఎల్కతుర్తిలో జరిగిన భారాస రజతోత్సవ సభపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. కేసీఆర్ ప్రసంగంపై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన ప్రసంగం అక్కసుతో కూడుకున్నదని ఆరోపించారు.'కేసీఆర్ ఖజానాను ఖాళీ చేసి మాపై నిందలు వేస్తున్నారు. భారాసను నమ్మే స్థితిలో ప్రజలు లేరు. కేసీఆర్ అభద్రతాభావంతో మాట్లాడారు. ఆయన ప్రసంగంలో స్పష్టత లేదు. రాహుల్‌గాంధీకి, నాకు గ్యాప్ ఉందనడం అవాస్తవం.రాహుల్‌కు, నాకు ఉన్న అనుబంధం ప్రపంచానికి చెప్పనవసరం లేదు. అవసరాలను బట్టి కేసీఆర్, మోదీ మాటలు మారుస్తున్నారు. దేశానికి ఇందిరాగాంధీ లాంటి ప్రధాని కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లాలి. ఎమ్మెల్యేలు వెళ్తేనే.. ప్రజల్లోకి పథకాలు వెళ్తాయి. పార్టీలో ఓపికగా ఉంటే పదవులు వస్తాయి. ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే పార్టీ నేతలే నష్టపోతారని రేవంత్ హెచ్చరించారు. కేసీఆర్ సభకు అవసరమైనన్ని బస్సులు సమకూర్చినప్పటికీ, గతంలో ఖమ్మంలో రాహుల్ గాంధీ సభకు బస్సులు ఇవ్వకపోవడం మోసపూరిత చర్య అని మండిపడ్డారు.ఫోన్ ట్యాపింగ్ కేసుల గురించి రేవంత్ మాట్లాడుతూ.. చట్టం మేరకే చర్యలు తీసుకుంటామని, కేసీఆర్ లాగా నేను చట్టాన్ని అతిక్రమించను అని ఆయన అన్నారు. కేటీఆర్ మీద ఉన్న కేసులు కూడా చట్ట ప్రకారమే సాగిస్తామని స్పష్టం చేశారు. కాగా, అసెంబ్లీ సమావేశాల్లో తాను చేసిన వ్యాఖ్యలే కేసీఆర్ సభలో పునరావృతం చేశారని విమర్శించారు. కొంత మంది అధికారుల పని తీరు తెలిసినా, అవసరంగా ఉన్న కారణంగా వారి సేవలను కొనసాగించాల్సి వస్తోందన్నారు. కలెక్టర్ల మార్పు వేరే విషయమని, అవసరమైన మార్పులు చేసుకుంటామని వివరించారు. నన్ను నమ్ముకున్న వారిని నేను ఎప్పటికీ మర్చిపోనని, నన్ను నమ్మిన వారిలో ఒకరైన దయాకర్‌కు ఎమ్మెల్సీ పదవి వచ్చిందని చెప్పారు. ఓపికగా ఉన్న వారికే తన నుండి బాధ్యతలు వస్తాయని, బయటకి వెళ్లి విమర్శలు చేస్తే తనపై బాధ్యత ఉండదని అన్నారు.ఈ సందర్భంగా మావోయిస్టుల అంశంపై జానారెడ్డితో చర్చ జరిగినట్లు చెప్పారు. గతంలో మావోయిస్టులతో చర్చలు నిర్వహించిన అనుభవం జానారెడ్డి, కేకేలకు దగ్గర ఉందని, ఇప్పుడు కూడా అదే విధంగా వ్యవహరించేందుకు అధిష్టానం నిర్ణయాన్ని ఎదురుచూస్తున్నామని వెల్లడించారు. పార్టీ హైకమాండ్ కు సమాచారం ఇచ్చి, పీస్ కమిటీ రిక్వెస్ట్ పంపిస్తామని తెలిపారు. జానారెడ్డితో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. మావోయిస్టులతో చర్చల కోసం శాంతి కమిటీ ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా సీఎం అన్నారు. మావోయిస్టుల అంశంపై జానారెడ్డి, కే కేశవరావు పార్టీలో చర్చిస్తారని తెలిపారు.

## విశాఖ-గోదావరి ఎక్స్‌ప్రెస్‌లో చోరీ

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: విశాఖ-గోదావరి ఎక్స్‌ప్రెస్‌లో చోరీ ఘటన చోటుచేసుకుంది. ఏ1 కోచ్‌లోకి ప్రవేశించిన దుండగులు.. 11 తులాల బంగారు ఆభరణాలను దోచుకెళ్లారు. ఈ ఘటనపై సికింద్రాబాద్ జీఆర్పీ పోలీసుస్టేషన్‌లో బాధితులు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పాతబస్తీలో ఈడీ సోదాలు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: పాతబస్తీలోని యాకుత్‌పురా, సంతోష్‌నగర్‌లో ఈడీ అధికారులు సోదాలు చేశారు. భూదాన్ భూముల వ్యవహారంలో ఈ తనిఖీలు చేపట్టారు. పలువురు ఐఏఎస్, ఐపీఎస్‌లకు ఈఐపీఎల్ కంపెనీ భూములు విక్రయించింది. ఈఐపీఎల్ కంపెనీకి సుకూర్ బినామీగా ఉన్నట్లు ఈడీ ఆరోపిస్తోంది . ఈక్రమంలో సుకూర్, అతడి బంధువు షర్ఫన్, మరో ఇద్దరి ఇళ్లలో సోదాలు జరిపింది. ఇప్పటికే ఈ కేసులో అప్పటి రంగారెడ్డి కలెక్టర్ అమోయ్‌కుమార్, మహేశ్వరం తహసీల్దార్‌ను ఈడీ విచారించింది.

## గ్రూప్-1 నియామకాలపై అప్పీలు దాఖలు చేసిన టీజీపీఎస్సీ

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణలో గ్రూప్-1 నియామకాలను తాత్కాలికంగా నిలిపివేయాలంటూ హైకోర్టు సింగిల్ బెంచ్ ధర్మాసనం జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను సవాల్ చేస్తూ టీజీపీఎస్సీ అప్పీలు దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై సీజే ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టనుంది. గ్రూప్ 1 నియామకాల్లో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.
మెయిన్స్ పరీక్షల మూల్యాంకనం సరిగా చేయలేదని, పరీక్ష కేంద్రాల కేటాయింపులోనూ నిబంధనలు పాటించలేదని పిటిషనర్లు పేర్కొన్నారు. దీనిపై ఇటీవల విచారణ చేపట్టిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు ధర్మాసనం.. నియామకాలు తాత్కాలికంగా నిలిపివేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. ధ్రువపత్రాల పరిశీలన చేసుకునేందుకు అవకాశం కల్పించారు. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ సీజే ధర్మాసనంలో టీజీపీఎస్సీ పిటిషన్ దాఖలు చేసింది. సీజే ధర్మాసనంలో అప్పీలు దాఖలు చేసినట్లు టీజీపీఎస్సీ తరఫు న్యాయవాది సింగిల్ బెంచ్‌కు తెలిపారు. ఈ నేపథ్యంలో ఇదే అంశంపై ఇవాళ జరగాల్సిన విచారణను జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు బుధవారానికి వాయిదా వేశారు.


## పహల్గాం ఉగ్రదాడి ఘటన.. పార్లమెంట్ ప్రాంగణంలో కీలక భేటీ

మొదటిపేజీ తరువాయి

పహల్గాంలో పరిస్థితులతో పాటు భద్రతా సన్నద్ధతపై సైన్యం తీసుకున్న నిర్ణయాలను ఆయనకు వివరించారు. దాదాపు 40 నిమిషాల పాటు ఈ సమావేశం జరిగింది. దీనికిముందు భారత్ తీసుకోవాల్సిన చర్యలపై చర్చించేందుకు రాజ్‌నాథ్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహన్ ఆదివారం భేటీ అయ్యారు. ఆ సమావేశంలో మన సైన్యం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆ వివరాలను రక్షణమంత్రి నేడు ప్రధానికి వివరించారు. మోదీతో భేటీలో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్ కూడా పాల్గొన్నారు.
అతిథులను కాపాడటంలో నేనూ విఫలమయ్యా..: జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా
ఉగ్రదాడి తర్వాత కేంద్రం అఖిలపక్ష భేటీ నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ ఘటన వెనుక భద్రతా వైఫల్యం ఉందని, దాడి జరిగిన వెంటనే ప్రభుత్వం సరిగా స్పందించలేదని విపక్షాలు వ్యాఖ్యానించాయి. దాడి జరిగిన సమయంలో భద్రతా బలగాలు, సీఆర్పీఎఫ్ ఎక్కడున్నాయి?

# మన సు కవి .. ఆత్రేయ

**సేకరణ: మర్రి శంకరయ్య, హైద్రాబాద్**



**మనిసి పోతె మాత్రమేమి మనసు ఉంటది,**
**మనసుతోటి మనసెపుడో కలసి పోతదీ...**
**అని గీతోపదేశం చేసిన కవి మాంత్రికుడు ఆచార్య ఆత్రేయ.**
**ఆయన పుట్టిన తేదీ .. గిట్టిన తేదీ ..**
**తారీఖులు దస్తావేజులతో తెలుగువారికి ఆత్రేయ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు.**

**నీ మనసుకు తెలుసూ నా మనసు**
**నీ వయసుకు తెలియదు నీ మనసు**
**అనగలిగిన వాడు ఆత్రేయ ఒక్కడే.**
**దీని ఎక్స్ టెన్షన్ లోనే ..**

**మనసు కొమ్మ వంటిది**
**వయసు కోతి వంటిది**
**ఊపేసి పోతుంది మొదటిది**
**ఆ ఊపు మరువనంటుంది రెండవది అంటాడు..**
**వయసుకి మనసుకి ఉన్న లింకు గురించి మాట్లాడుతూ.**

**ఆత్రేయ పాటల్లో గొప్ప ప్రజాస్వామిక దృక్పథం కనిపిస్తుంది.**

కోకిలమ్మ సినిమాలో పోనీ పోతే పోనీ అనే పాటలో అడిగేందుకు నీకున్నది మమకారం విడిపోయేందుకు తనకున్నది అధికారం అంటాడు.అంటే ప్రేమ జంట లో ప్రియుడు ఆ బంధం నుంచీ వెళ్లిపోయినప్పుడు ప్రేయసి మనసు పాడే పాట లో ఇలా రాస్తాడు.అంతే కాదు..ప్రేమించి ఓడావు నీ తప్పుకాదు అది జీవితానికి తుది మొదలు కాదు ప్రేమించగల నిండు మనసున్న చాలు అది పంచి ఇచ్చేందుకు ఎందరో కలరు అంటాడు.అనగా నీకు అతని మీద ప్రేమ ఉంది నిజమే అతను వేరే అమ్మాయితో ప్రేమలోకి వెళ్ళాడు నిన్ను కాదన్నాడు అని కుమిలిపోకు అతన్ని తిట్టకు .. నిన్ను నువ్వు నిందించుకోకు ప్రేమికులే అయినప్పటికీ మీరిద్దరూ రెండు యూనిట్లు.మీ ఆలోచనలు అవగాహనలు వేరువేరు ఎవరూ ఎవర్నీ ఎల్లప్పుడు ఇన్ ఫ్లూఎన్స్ చేయలేరు.. కనుక విడిపోవాలి అన్న అతని అభిప్రాయాన్ని తెలుసుకుని హర్ట్ అవకు.వదిలేసి నీ జీవితంలో ముందుకు వెళ్ళు అని చెప్తాడు.అలాగే రావణుడే రాముడైతే అనే సినిమాలో ప్రేమంటే తెలుసా నీకు పాటలో..ప్రేమమార్గం ఎన్నడూ ఒకేవైపు దారికాదునువ్వు నీ తలుపును తెరిస్తే ఎదుటి తలుపు తెరుచుకోదు అంటాడు..ఈ అభిప్రాయాలన్నిటికీ పరాకాష్ట వలచుట తెల్సిన నా మనసుకు మరచుట మాత్రము తెలియనిదా అని వదిలేయకుండా మనసిచ్చినదే నిజమైతే మన్నించుటయే రుజువు కదా అంటాడు..అంచేత ప్రేమ ఉన్న దగ్గర ద్వేషం ఉండవద్దు..అనేది చాలా పాటల్లో చెప్తూ..ప్రేమ పేరుతో దాడులు చేయద్దు, అలా దాడులు చేసేది ప్రేమ కాదు అని పదే పదే చెప్తాడు..

హృదయంతో రాసే కవుల్లో ఆత్రేయ ఒకరు. తెలుగు సినీ సాహిత్యయుగంలో రెండో తరానికి ప్రతినిధి ఆయన.ఏ భావాన్నైనా సూటిగా హృదయానికి తాకేలా చెప్పగలగడం ఆత్రేయ స్పెషాలిటీ . అది భక్తైనా...రక్తైనా...ఆత్రేయ రాస్తే అద్భుతమే....

శ్రీకృష్ణుడిని యశోదమ్మ కోప్పడడం...కృష్ణుడి అల్లరి పనులు ఇవన్నీ...ఎన్ని సార్లు చెప్పినా...ఎవరు చెప్పినా...వింటానికి ఉత్సాహపడతాం.విన్నావా యశోదమ్మా అని పింగళి మాయాబజార్‌లో రాస్తే అద్భుతం అనేశాం.ఆత్రేయ అర్ధాంగి సినిమాలో ఒద్దురా కన్నయ్యా పాట రాస్తే మల్లాది రామకృష్ణశాస్త్రి అంతటి వాడు పిల్చి అభినందించారట.మనసు పాటల పేటెంట్ హోల్డర్ ఆత్రేయ.డాక్టర్ చక్రవర్తిలో "మనసున మనసై బతుకున బతుకై" పాట ఆత్రేయే రాసారనుంటారు చాలా మంది.కానీ ఆ పాట రాసింది శ్రీశ్రీ.
దాదాపు అలాంటి సందర్భమే శ్రీశ్రీ కీ ఎదురైంది.తోడికోడళ్లు సినిమాలో కారులో షికారుకెళ్లే పాలబుగ్గల పసిడీ దాన పాట చాలా మంది శ్రీశ్రీ రాసారనుకునేవాళ్లట.కానీ ఆ పాట రాసింది ఆత్రేయ.బుచ్చిబాబు నవత పత్రిక లో ఈ పాట మీద విపుల వ్యాఖ్యానం రాయడం విశేషం.ఆదుర్తి సుబ్బారావుకీ ఆత్రేయకూ ఓ ప్రత్యేకమైన అనుబంధం ఉంది.

ఆదుర్తి సినిమాల్లో ఆత్రేయ అద్భుతమైన పాటలు రాసారు. తేనెమనసులు లోని "ఓ హృదయం లేని ప్రియురాలా" పాటలో...నీ మనసుకు తెలుసు నా మనసు...నీ వయసుకు తెలియదు నీ మనసు అంటాడు.అలాగే మరెన్నో పాటలు..ఆత్రేయ పాటల్లో అల్లిక ఉంటుంది. ఆ అల్లిక వెనుక అద్భుతమైన అన్వయం సమన్వయం ఉంటుంది.మామూలుగా ఆయన పాటలు వింటే పాట రాయడం చాలా తేలిక అనిపిస్తుంది. కానీ పెన్ను తీసాక కానీ అర్థం కాదు...అది అంత వీజీ కాదని.ఆకాశం ఏనాటిదో అనురాగం ఆనాటిదీ...అంటాడు. ఆవేశం ఏనాడు తెలిసెనో ఆనాడే తెలిసిందిదీ అనడం గతితర్కం తెలిసిన వాడికే సాధ్యం.ఆత్రేయ బేసికల్‌గా పద్య కవి.తన ఆత్మకథను పద్యకావ్యంగానే రాసుకున్నారు.ఆ తర్వాత నాటక రచయిత.నాటక రచయితగా ఆయన సూపర్‌స్టార్.ఎన్‌జిఓ, కప్పలు , ఈనాడు లాంటి నాటకాలు ఆరోజుల్లో రంగస్థలాన్ని ఓ ఊపు ఊపాయి.ఆత్రేయ డైలాగుల్లో ఆ పదును కనిపిస్తుంది.ఆత్రేయకు బాష మీద పట్టు అపారం.ఈ పట్టువల్లే ఆయన చాలా సందర్భాల్లో జనం మర్చిపోయిన మాటలు వాడేస్తాడు.పెళ్లి కానుక సినిమాలో ఆడే పాడే పసివాడ" పాటలో "నెనరంత అనలాన నీరైన నాడు"నెమ్మది మనకింక కనరాదు అంటాడు.నెనరు...అనలం లాంటి పదాలు కన్వే అవుతాయా లేదా అనేది ఆయన పట్టించుకోలేదు.పాట హిట్ అయింది. నెనెరెల్ల అనలాన నీరైన నాడు అంటే..ప్రేమంతా మంటల్లో కాలి బూడిదైపోయిందనే అర్థం.నీరు అంటే సంస్కృతంలో బూడిద అని అర్థం.నా మనసు పిచ్చి ముండా అనేయగలిగిన లౌక్యుడు ఆత్రేయ. మనసు పలికే బాష ఏమిటో కూడా ఆయనకు బాగా తెల్సు. మౌనమే నీ బాష ఓ మూగమనసా పాటలో తెగిన పతంగానివే...మనసా మాయల దెయ్యానివే అని కోప్పడేస్తాడు.ప్రేమ్‌నగర్ లో హీరో అంతరంగ మథనాన్ని ఆవిష్కరించే ఓ గొప్ప విషాదగీతం రాసారు ఆత్రేయ. చాలా రోజుల తర్వాత నా మనసుకు నచ్చిన పాట అది అని స్వయంగా ఘంటసాల ప్రకటించిన ఆ పాట "మనసుగతి ఇంతే మనిషి బ్రతు కింతే".
ఆత్రేయ గురించి హరి గారి కామెంట్.
ఆత్రేయ రాసి ప్రేక్షకులను..రాయకుండా నిర్మాతలనూ ఏడిపిస్తాడని.
నిజంగానే మనసును మెలి తిప్పే విషాదగీతాలు అనేకం ఆయన కలం నుంచి వచ్చాయి.సన్నివేశ నేపథ్యాన్ని చెప్తూ సాగే పాటలు రాయడంలోనూ ఆత్రేయ స్పెషలిస్ట్. నాటకాల నుంచి రావడం వల్ల మొత్తం కథకు ఒన్ లైన్ ఆర్టర్ అనదగ్గ స్టైల్లో ఆయన బ్రాక్‌గ్రౌండ్ సాంగ్స్ రాసేవారు.ఈ జీవన తరంగాలలో....పాటలో దాదాపు సినిమాలో ప్రతి పాత్ర రిఫరెన్సూ ఉంటుంది.అల్లరి పాటలకూ ఆత్రేయ దే పేటెంట్ .ఎవరైనా అంటారేమో అని తనకు తానే బూత్రేయ బిరుదిచ్చేసుకున్నారాయన. ముఖ్యంగా దసరాబుల్లోడు "ఎట్టాగో ఉన్నాది ఓ లమ్మీ" తో ఈ ట్రెండ్ మొదలైంది. ఆ ట్రెండ్ వేటూరి మీదుగా కొనసాగింది.ఒక వైపు ఇలాంటి పాటలు రాస్తూనే...బాలచందర్ సినిమాల్లో ఆత్రేయ తరహా పాటలు రచించారు. ముఖ్యంగా మరోచరిత్ర, ఇది కథకాదు, అందమైన అనుభవం సినిమాల్లో ఆత్రేయ రాసిన పాటలు అనితరసాధ్యాలే.
కుర్రాళ్లోయ్ పాట ఒరిజినల్ కన్నా వైవిధ్యంగా రాసి మెప్పించారు ఆత్రేయ.త్రిశూలం సినిమాలో పెళ్లంటే సందళ్లు..అంటూ కాన్వర్‌జేషన్ స్టైల్లో సాగే పాటొకటి ఉంది.
దాదాపు ఇలాగే మాయదారి మల్లిగాడులో వస్తా వెళ్లొస్తా అంటూ కాన్వర్‌జేషనల్ స్టైల్లో సాగే పాట ఆత్రేయ సూపర్బ్‌గా రాసారు. ఇంత కాలం తర్వాత విన్నా ఆ పాట చాలా కొత్తగా అనిపిస్తుంది. ఆత్రేయ చతురోక్తులకు మోస్ట్ పాపులర్. ఆయన రేంజ్‌లో ఆ లైన్‌లో పాపులర్ అయిన వాళ్లు మరొకళ్లు కనిపించరు.ఆత్రేయ మీద ప్రధాన విమర్శ ఆయన మోస్ట్ అనార్కిస్ట్ అని. అనార్కిజం క్రియేటివిటీ రెండూ కవల పిల్లల్లాంటివని ఆత్రేయను బాగా తెల్సిన వాళ్లు అంటూంటారు.ఆత్మబలం సినిమాకు డైలాగ్స్ గట్రా రాసేయమని ఆత్రేయను తీసుకెళ్లి హోటల్ చోళాలో రూం బుక్ చేసి మరీ కూర్చోబెట్టారట వి.బి.రాజేంద్రప్రసాద్. ఎన్ని రోజులైనా ఆత్రేయ కలం ముందుకు సాగలేదు.కారణం అడిగితే...ఈ హోటల్ పేరు చోళా కదా....పల్లవులకీ చోళులకూ పడదు కనుకే మనం పల్లవులు రాయలేకపోయాం అన్నారట. కూల్ గా..ఓ సారెప్పుడో మోదుకూరి జాన్సన్ ఆత్రేయతో గురువుగారూ నేనూ మిమ్మల్నే ఫాలో అవుతున్నానండీ..డబ్బివ్వకుండా ఎవరికీ ఏమీ రాయడం లేదన్నారట. దానికి రిప్లైగా ఆత్రేయ పిచ్చివాడా నేనిప్పుడు డబ్బిచ్చినా రాయడం లేదన్నారట.డి.వి.నరసరాజుగారు ఆత్రేయ గురించి ఓ మాట చెప్పేవారు. నాకు బ్యాంకులో డబ్బు లేకపోతే నిద్ర పట్టదు. ఆత్రేయకు బ్యాంకులో డబ్బు ఉంటే నిద్రపట్టదు అని.జీవితాంతం నంబర్ వన్ గానే ఉన్న ఆత్రేయ మరణం మీద కూడా జోక్ వేసుకున్నాడు.చావు గురించి ఎప్పుడూ భయపడను.మనం చూస్తుండగా అది రాదు.అదొచ్చేశాక మనం ఉండం అనేవారు. అలాగే...ఆయనకే తెలియకుండా వెళ్లిపోయారు.ఆయన మొదటి పాట ..కెఎస్ ప్రకాశరావు తీసిన దీక్ష లో రాశారు..

**– పోరాబాబూ పో అంటూ – పోయారు.**
**ఆత్రేయ ఒక ఐతరేయ.ఐతరేయ అంటే ఋషి..**

## అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**గోదావరిఖని ఏప్రిల్ 28 కరపత్రం ప్రతినిధి**




పట్టణంలోని జవహర్ నగర్ క్లస్టర్ లోని అంగన్వాడీ కేంద్రంలో సోమవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్తీర్ణత కార్డులను అందజేశారు.తల్లిదండ్రుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ షరీన్ ,కేంద్ర నిర్వాహకురాలు ముంజం రమాదేవి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జోగిపేటలో భూభారతి చట్టంపై అవగాహన

**– అందోలు ఆర్డీవో పాండు**

**అందోలు కరపత్రం ప్రతినిధి**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూభారతి చట్టంపై సంగారెడ్డి జిల్లా జోగిపేట పట్టణంలోని శ్రీరామ గార్డెన్స్ లో మంగళవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆర్డీవో పాండు తెలిపారు. ఉదయం 11:30 గంటలకు జరిగే ఈ అవగాహన కార్యక్రమానికి అన్ని మండలాల రైతులు తదితరులు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూభారతి చట్టంపై నిర్వహించే అవగాహనతో రైతులకు మేలు జరుగుతుందన్నారు. రైతులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## చలి వేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా జడ్జి

**నిజామాబాద్ ఏప్రిల్ 28 కరపత్రం ప్రతినిధి**

నిజామాబాద్ జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా జడ్జి భరత లక్ష్మీ సోమవారం ఉదయం చలి వేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు వేసవిలో పట్టెడు అన్నం కన్న గుటికెడు నీళ్లు మంచిదని జిల్లా నలుమూల నుండి కోర్ట్ కు కక్షిదారులు వస్తారని అందుకే జిల్లా న్యాయ సేవా సంస్థ ద్వారా చలి వేంద్రం ఏర్పాటు చేసామని అన్నారు. ఇక్కడకు వచ్చే వారు అందరు సద్వినియోగ పరచుకోవాలని అన్నారు. ఈ కార్య క్రమం లో కుటుంబ కోర్ట్ జడ్జీ అశాలత, రెండవ అదనపు జిల్లా కోర్టు జడ్జి శ్రీనివాస్, న్యాయ సేవా సంస్థ కార్యదర్శి ఉదయ్ భాస్కర్ రావు, జూనియర్ సివిల్ జడ్జి గోపి కృష్ణ మేజిస్ట్రేట్ లు కుష్బూ ఉపాధ్యాయ, శ్రీనివాస్ రావు, హరికుమార్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. సాయ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మాణిక్ రాజు.జి.పి.అమిదల సుదర్శన్ సీనియర్ జూనియర్ న్యాయ వాదులు కాక్షి దారులు న్యాయ సేవా సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## జీవితానికి ఏకైక అర్థం..మానవత్వం

**ఆకుల రంజిత్, కరపత్రం ప్రతినిధి**

**– ప్రేమ, కరుణ, అవసరాలు లేకుండా, మానవత్వం మనుగడ సాగించదు – దలైలామా –**

ఒక యువకుడు ప్రతి సంవత్సరం జరిగే కంపెనీ మీటింగ్ కు ఇప్పుడు కూడా వెళ్ళాడు .
అక్కడ పగలంతా మీటింగ్ లతో బిజీగా గడిపి హోటల్ రూంకి వచ్చేసరికి అలసిపోయాడు.ఆకలితో ఉన్న ఆ యువకుడు త్వర త్వరగా రెడీ అయి రెస్టారెంట్ లోకి అడుగుపెట్టాడు.ఆకలిని పెంచే అద్భుతమైన వంటకాల వాసనలు, చక్కగా శుభ్రంగా ఉన్న రెస్టారెంట్ వాతావరణం .. ఇంకేం కావాలి.హుషారుగా పరోటా ను , పన్నీర్ బటర్ మసాలాను ఆర్డర్ చేసి తినటానికి రెడీ అయిపోయాడు.పరోటా నోట్లో పెట్టుకోబోతూండగా...ఎందుకో బయటికి చూసిన అతనికి, ఆకలిగా లోపలికే చూస్తున్న రెండు కళ్ళు కనిపించాయి.పదేళ్ళైనా నిండని ఆ కళ్ళలో ఆకలి కనిపించింది.

**– ఆకలితో ఆశగా హోటల్ అద్దాలలోంచి టేబుళ్ళ మీద పదార్థాలను చూస్తున్నాయి ఆ కళ్ళు.**

అతని మనసు ద్రవించిపోయింది.ఇప్పుడు ఎవరికళ్ళలో ఉన్నది నిజమైన భాద? ఎవరిది నిజమైన ఆకలి




?ముందున్న తిండితినలేక పోయాడు.ఇప్పుడు ఆ యువకుడి ఆకలి కడుపుది కాదు మనసుది.ప్లేట్ అక్కడే వదిలేసి బయటకి వచ్చాడు.ఆపసివానిని దగ్గరకు పిలిచాడు.ఆపిల్లవాడికి కొంచెం పక్కలో ఉన్న మరో పసి పాప అతని చెల్లెలు కనిపించింది.ఇద్దరినీ తనతో పాటు లోపలికి పిలిచాడు. మొదట భయపడ్డా.. ఆకలి ఇచ్చిన తెగింపో,అతని కళ్ళలో ఉన్న ఆప్యాయతో తెలియదు గానీ ఇద్దరూ లోపలికి వచ్చారు.మురికి బట్టలు, చెప్పులు లేని కాళ్ళూ, బెరుకు చూపులు....తన టేబుల్ దగ్గరే వారినీ కూర్చో బెట్టి అడిగాడు ఏం తింటారు? అని అడిగాడు.ఇద్దరి పిల్లల వేళ్ళూ అతని ప్లేట్ వైపే చూపించాయి.

బాధతో నవ్వుతూ ఆ ఇద్దరికి కూడా తనతో పాటే ఫుడ్ ఆర్డర్ ఇచ్చాడు.పరోటా ముట్టుకోబోతూ ఆగిపోయిన పిల్లవాడు తన చెల్లెలిని తీసుకొని వాష్ బేసిన్ దగ్గరికి వెళ్ళి ...
తన చేతులు కడుక్కొని, తన చెల్లెలి చేతులూ కడిగి మెల్లగా వచ్చి తినటం మొదలు పెట్టారు.
ఎంతో ఆశగా,జ ఆకలిగా, ఎంతో ఇష్టంతో నిజమైన ఆకలికి ఉండే భక్తితో ఆ పరోటాలనే చూస్తూ తిన్నారు పిల్లలు.
ఇద్దరి పసివాళ్ళ పొట్టలూ..
వాళ్ళకి ఆకలి తీర్చిన ఆ యువకుడి మనసూ తృప్తిగా నిండిపోయాయి.
ఆ పిల్లలు ఇద్దరినే చూస్తూ .... బిల్ తెమ్మని చెప్పిన అతను చేతులు కడుక్కొని వచ్చేసరికి టేబుల్ మీద బిల్ స్లిప్.
చేతిలోకి తీసుకుని అలా చూస్తూనే ఉండిపోయాడు....
అతని కంట్లోంచి జారిన కన్నీటి చుక్క స్లిప్ మీద పడేసరికి తేరుకొని, కౌంటర్ దగ్గర కూచున్న మనిషి వైపు చూసాడు.అక్కడ కూర్చున్న వ్యక్తి చిరునవ్వుతో ఇతన్నే చూస్తున్నాడు..మనుషుల్లో నీలాంటి వాళ్ళు మరికొందరం ఉన్నాం అని చెప్పినట్టుగా ఉందా నవ్వు.మళ్ళీ ఒక సారి బిల్ వైపు చూసాడతను.
అక్కడ ఏం రాసి ఉందో తెలుసా..!!

**–"మానవత్వానికి బిల్ వేసే యంత్రాలు ఇక్కడలేవు"**
**– అని.**

## సొంత కంపెనీ ఎంప్లాయిస్ కె టోపీ పెట్టిన నందా ఫుడ్స్

**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 28 కరపత్రం ప్రతినిధి**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 డివిజన్ నంద ఫుడ్స్ అనే పేరు మోసిన కంపెనీ రంగారెడ్డి నగర్ లో గత 20 సంవత్సరాలుగా తన దగ్గర పనిచేస్తున్న ఎంప్లాయిస్ కి ఈపీఎఫ్ కడుతున్నామని చెప్పి వారి జీతాలను కట్ చేసి ఇప్పుడు ఈపీఎఫ్ అప్లై చేసుకుంటే ఎవరికి ఈపీఎఫ్ అమౌంట్ రావట్లేదు. ఏంటా అని ఆరా తీస్తే ఎన్నో అవకతవకలు జరగాయని ఎంప్లాయిస్ పేరు తప్పుగా రాయడం ఎంప్లాయిస్ కి ఎలాంటి పిఎఫ్ స్లిప్స్ ఇవ్వకపోవడం ఎన్నో సంవత్సరాలుగా కంపెనీ చుట్టూ తిరుగుతున్న బాధితులు.సోమవారం నందా ఫుడ్స్ కంపెనీలో నిర్వహించిన ఉమ్మడి జన సమన్వయ కార్యక్రమంలో పాల్గొన్న సయ్యద్ జిశాన్ అహ్మద్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ ని కలిసి నందా ఫుడ్స్ కంపెనీ బాధితులు తమకు జరిగిన అన్యాయం




గురించి వివరించారు ఈ విషయమై విలేకరులు అడగగా బాధితులకు అండగా ఉంటానని వారి పీఎఫ్ అమౌంట్ అతి త్వరలో వారికి వచ్చేలా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తైలం శ్రీనివాస్ (మేడ్చల్ జిల్లా ఓబీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్, నాయకులు నాగ రాజ్, (సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ) ఎల్లయ్య , బాల కృష్ణ, గురువా రెడ్డి, శ్యామ్ మరియు ఇఎస్ఐ పిఎఫ్ అధికారులు పాల్గొన్నారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
మంగళవారం ఏప్రిల్ 29 2025

# రాష్ట్ర ప్రజలంతా కేసీఆర్ వెంటే

– రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**




తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా కేసీఆర్ వెంట ఉన్నారని, మొన్నటి ఎన్నికల్లో మోసపోయామని నిన్నటి బిఆర్ఎస్ రజతోత్సవ సభ నిరూపించిందని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆశాభావం వ్యక్తం చేశారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోపు ఐలయ్య యాదవ్ తో కలిసి మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ రజతోత్సవ సభకు ఉప్పెనలా తరలివచ్చి కేసీఆర్ వెంట తెలంగాణ ప్రజానీకం ఉందని తెలిపిన ప్రజానీకానికి కృత్జతలు తెలిపారు. రామగుండం నియోజకవర్గం ఒక ఉద్యమాల పురిటి గడ్డగా పేరొందిందని, ఉద్యమ సమయంలో ఏ పిలుపిచ్చిన ప్రభంజనంలా తరలివచ్చిన ప్రజానీకం నిన్నటి రజతోత్సవ సభకు 5 వేల మంది జనం ఈ ప్రాంతం నుండి తరలివచ్చి విజయవంతం చేసినందుకు, వారిని సభకు తరలించడంలో కష్టించిన మాజీ ప్రజా ప్రతినిధులకు, గులాబీ సైనికులకు కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్తేజాన్ని నింపిందని అన్నారు. కేసీఆర్ ఇచ్చిన బూస్ట్ తో రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ పీఠంపై గులాబీ జెండా ఎగురవేసే దిశగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన తీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తప్పుచేసామన్న భావనలో తెలంగాణ ప్రజానీకం ఉందని, మళ్ళీ కేసీఆర్ ను ముఖ్యమంత్రిగా చేయడానికి ప్రజలు ఎదురుచూస్తున్నారని కోరుకంటి చందర్ వెల్లడించారు. ఈ మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు గోపు ఐలయ్య యాదవ్, నడిపెల్లి మురళీధర్ రావు, బొడ్డు రవీందర్, కుమ్మరి శ్రీనివాస్, పాముకుంట్ల భాస్కర్, కల్వచర్ల కృష్ణవేణి, ముద్దసాని సంధ్యారెడ్డి, నీరటి శ్రీనివాస్, మారుతి, అచ్చే వేణు, మెతుకు దేవరాజు, నూతి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న పలు హాస్పిటల్స్ పై చర్యలు చేపట్టండి

**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**



గోదావరిఖనిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న పలు హాస్పిటల్స్ పై చర్యలు తీసుకోవాలని ఎక్స్ ఎమ్మెల్యే కాంటెస్ట్ అభ్యర్థి, న్యూ ఇండియా పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు అశోక వేముల కోరారు. సోమవారం న్యూ ఇండియా పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల మమత హాస్పిటల్ లో జరిగిన ఉదాంతంపై డీఎం హెచ్ఓ గోదావరిఖని పట్టణంలో సందర్శించి పర్యవేక్షణ చేస్తూ రిజిస్ట్రేషన్, రెగ్యులరేషన్ కానివి, నిబంధనకు విరుద్ధంగా ఉన్న హాస్పిటల్స్, ల్యాబ్స్, స్కానింగ్ సెంటర్స్ మీద మెరుపు దాడులు చేస్తు అక్రమంగా ఏ విధమైన పర్మిషన్స్ లేకుండా నిబంధలను, నియమాలను పాటించకుండా నిర్వహిస్తున్న యాజమాన్యాల మీద ఉక్కు పాదం మోపుతున్నందుకు చాలా సంతోషకారణమన్నారు. అయితే వైద్యాధికారి తనిఖీ కోసం వచ్చిన సమయంలో హాస్పిటల్ యాజమాన్యం, ఐఎంఏ సభ్యులు, రాజకీయ నాయకులు ప్రవర్తించిన తీరు దుర్మార్గం అన్నారు. మీ ప్రవర్తన పట్ల సమాజానికి ప్రజలకు ఏమి సమాధానం చెప్పదలుచుకున్నారని ప్రశ్నించారు. ఇలాంటి అక్రమ అనుమతులు లేని హాస్పిటల్స్ పెట్టి స్కానింగ్ మిషన్లు పెట్టి బృణహత్యల్ని ప్రోత్సహించదలచుకున్నారా, అసలే సమాజంలో మూఢనమ్మకాలతో వారసత్వానికి వారసుడు మగవాడే అనే ఆలోచనతో స్త్రీనే లేకుండా అబార్షన్ చేయించుకునే సంస్కృతి పెరుగుతున్న సమయంలో వాటికి ఇలా స్కానింగ్ చేస్తూ లింగ నిర్ధారణ చేస్తూ ప్రోత్సహిస్తున్న అక్రమ మార్గాలలో డబ్బు సంపాదిస్తున్న కొంతమంది హాస్పిటల్ యాజమాన్యం, డాక్టర్లపై ఒక వైద్యాధికారిని చర్యలు తీసుకోవడానికి వస్తే వాటికి సహకరించకుండా పోయి హాస్పిటల్ యాజమానికి వత్తాసు పలికి నానా రభస చేయడం దుర్మార్గ చర్య అన్నారు. నిబంధనలకు అనుగుణంగా లేని నిబంధనలను పాటించని హాస్పిటల్స్ పై చట్టపరమైన చర్యలు చేపట్టి సీజ్ చేయాలని ఆయన కోరారు.

# రఘును అభినందించి సన్మానించిన ప్రముఖులు..

**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్ ఏప్రిల్ 28**







హిచల్ ప్రదేశ్లోని ధర్మాశాలలో జరిగిన జాతీయ మాస్టర్స్ గేమ్స్, అథ్లెటిక్స్ పోటీలను హైమర్నో 350 విభాగంలో అత్యంత ప్రతిభను కనబర్చి కాంస్య పథకాన్ని గెలుపొంది, అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన రఘును కరీంనగర్ జిల్లా చెల్పూర్ గ్రామస్తులు ఏర్పాటు చేసిన అభినందన సభకు మాజీ ఎస్సి కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హజరై రఘును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రఘు నిరుపేద కుటుంబంలో పుట్టి, ఉన్నత చదువులు అభ్యసించి, ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఎంపికై జీనం కొనసాగిస్తున్న తరుణంలో ఇటీవల మాస్టర్ గేమ్స్ అథ్లెటిక్స్ పోటీలలో జాతీయస్థాయిలో అత్యంత ప్రతిభను కనబర్చి పథకం సాధించడం చెల్పూర్ గ్రామానికే కాకుండా ఈ రాష్ట్రానికి గర్వకారణమనాననరు. సింగాపూర్లో జరిగే అంతర్జాతీయ పోటీలలో పాల్గొని పథకాలు సాదించి, ఉన్న భూమికి, ఉన్న దేశానికి గర్వకారణాన్ని తీసుకురావాలని ఆకాంక్షించారు. నేటి సమాజంలో యువకులందరూ మందుకు, మత్తు పానీయాలకు డ్రగ్స్, గంజాయికి అలవాటు పడుతున్న తరుణంలో రఘు క్రీడల్లో పథకాలు సాధించడం గర్వకారణమన్నారు. నేటి యువతను రఘును ఆదర్శంగా తీసుకోవాలన్నారు. యువకులు వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకుండా తల్లిదండ్రుల కలలు కన్న కళలను సహాకారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జయభారతి విద్యాసంస్థల చైర్మన్ ప్రతాపరెడ్డి, క్రీడకారులు ప్రభాకర్, వంతడుపుల బాబు, జైపాల్ రెడ్డి, నేతలు వేల్పుల రత్నం, జకరీయా, సాయిబాబా, పంజాల కృష్ణమూర్తి, కొడిగూటి ప్రవీణ్, సదానందం, సంపత్, ప్రభాకర్లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఖని యువ వ్యాపారికి జాతీయ యూత్ ఐకాన్ అవార్డు




**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**

గోదావరిఖనికి చెందిన యువ వ్యాపారి, సాగరిక ఫర్నిచర్ మాల్ సీఈఓ చందా చంద్రకాంత్ కి వెలుగు సామజిక స్వచ్చంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉభయ తెలుగు రాష్ట్రాల జాతీయ స్థాయి ఉగాది పురస్కారం 2025లో జాతీయ స్థాయి యూత్ ఐకాన్ అవార్డును అందుకున్నారు. ఆదివారం సాయంత్రం గోదావరిఖని మర్కేండేయ కాలనీలోని హెూటల్ ఆదిత్యలో తెలంగాణ ఆంద్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న వారికీ వారు చేస్తున్నా కార్యక్రమాలను గుర్తించి అవార్డు ప్రధానం. ఈ కార్యక్రమంలో సంస్థ జిల్లా అధ్యక్షులు తుమ్మ నర్సయ్య మాట్లాడుతూ చిన్న వయసులో వ్యాపార రంగంలో అలుపెరుగకుండా శ్రమిస్తూ ఎంతో మందికి ఉపాధి కలిపిస్తు ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్న మీరు మరిన్ని ఇన్నోవేషన్స్ చేయాలనీ కార్పొరేట్ సంస్థలకు దీటుగా రాణించాలని, ఇంకా ఎంతో మందికి నిరుద్యోగులకి ఉపాధి కల్పించాలని సూచించారు. ఈ అవార్డ్స్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఇంద్రసేన రెడ్డి, సంస్థ ఫౌండర్ అండ్ చైర్మెన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్, గౌరవ అధ్యక్షులు పెద్దంపేట శంకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి లయన్ డాక్టర్ సిహెచ్ కిషన్ రావు, సంస్థ జిల్లా అధ్యక్షులు తూము నర్సయ్య, వ్యాపారవేత్తలు, డాక్టర్స్, అడ్వకేట్స్, ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ఉగాది పురస్కారాల వేడుకలు

– వివిధ రంగాల్లో రాణిస్తున్న వారికి అవార్డులు ప్రధానం

**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**




గోదావరిఖని మార్కండేయ కాలనీలోని ఆదిత్య రెసిడెన్సి బ్యాంకేట్ హాల్లో వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రెండు రాష్ట్రాలోని పలు రంగాల వారికి ఆదివారం సాయంత్రం ఉగాది పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి గోదావరిఖని వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్. సురభి శ్రీధర్, గౌరవ అధ్యక్షులు పెద్దంపేట శంకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి లయన్ డాక్టర్ సిహెచ్ కిషన్ రావు, సంస్థ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ తూము నరసయ్య, స్త్రీ వైద్యురాలు లయన్ డాక్టర్, లక్ష్మి వాణి వేడుకలకు హాజరై జాతీయస్థా అవార్డులను ప్రధానం చేయడం జరిగింది. అనంతరం సంస్థ బాధ్యులు మాట్లాడారు. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గత 16 సంవత్సరాలుగా దాతల సహకారంతో ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలను చేస్తూ రావడం జరిగిందని తెలిపారు. వివిధ రంగాల్లో రాణిస్తున్న వారందరికీ ఎలాంటి దరఖాస్తు ఫీజులు లేకుండా ఇవ్వడం జరిగిందని తెలిపారు. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ వివిధ రంగాల్లో రాణిస్తున్న వారిని ప్రోత్సహిస్తూ అవార్డుల కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. ముందు ముందు తమ సంస్థ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమంలో పాటు ఎలాంటి రిజిస్ట్రేషన్ ఫీజులు లేకుండా అవార్డుల కార్యక్రమాలను నిర్వహిస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలు స్వచ్ఛంద సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

# నసీమాకు మానవత వెలుగు అవార్డ్

**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**




గోదావరిఖనిలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న భరోసా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు నసీమాకు వెలుగు సామజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉభయ తెలుగు రాష్ట్రాల జాతీయ స్థాయి ఉగాది పురస్కారం 2025లో మానవత వెలుగు అవార్డును అందుకున్నారు. ఆదివారం సాయంత్రం గోదావరిఖని మర్కేండేయ కాలనీలోని హెూటల్ ఆదిత్య లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న వారికీ వారు చేస్తున్న కార్యక్రమాలను గుర్తించి అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నిరుపేదలకు తానున్నామంటూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నసీమా ఇక ముందు కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ అవార్డ్స్ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఇంద్రసేన రెడ్డి, సంస్థ ఫౌండర్ అండ్ చైర్మెన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్, గౌరవ అధ్యక్షులు పెద్దంపేట శంకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి లయన్ డాక్టర్ సిహెచ్ కిషన్ రావు, సంస్థ జిల్లా అధ్యక్షులు తూము నర్సయ్య, వ్యాపారవేత్తలు, డాక్టర్స్, అడ్వకేట్స్, ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ ప్రభుత్వం పెట్టిన అక్రమకేసుల కు కోర్టుకు హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట ఏప్రిల్ 28**




హుజురాబాద్ కోర్టులో హాజరైన సీనియర్ నికార్సయిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ప్రజావ్యతిరేక విధానాలపైన ఎన్నో పోరాటాలు , ఎన్నో ధర్నాలు , ఎన్నో రాస్తారోకోలు, ఎన్నో దీక్షలు, చేసిన కాంగ్రెస్ నాయకుల మీద అక్రమ కేసులు, బైండోవర్ లు రోజు కోర్టు మెట్లు ఎక్కడమే ఆనవాయితీగా మారింది. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలలో బాగంగా అప్పటి హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ప్రస్తుత ఏమ్మెల్సీ బల్మూర్ వెంకట్ అద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు హుజూరాబాద్ నియోజకవర్గంలో ఎన్నో కార్యక్రమాలు చేయడం జరిగింది. అందులో భాగంగానే బి ఆర్ ఎస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులకు ఈరోజు హుజూరాబాద్ కోర్టులో హాజరు కావడం జరిగింది.బి ఆర్ ఎస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసుకు కోర్టుకు హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైఎస్ చైర్మన్ దేశిని అయిలయ్య, జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న,ఎండీ.సలీం, హుజూరాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు సెల్ ఎండీ. అఫ్సర్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సొల్లు బాబు, హుజూరాబాద్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వేముల పుష్ప లత, జిల్లా మహిళా నాయకులు అలేటి సుశీల, ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కోడెం రజిత,మహేశ్వరీ పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గ్రామ దేవతలకు బోనాలు

**కరపత్రం ప్రతినిధి అందోలు**





సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో అందర్నీ చల్లంగా చూడాలంటూ గ్రామ దేవతలకు మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. స్థానిక మహిళలంతా కలిసి గ్రామంలోని ఎల్లమ్మ గుడి వద్దకు బోనాలను ఎంతో అత్యంత వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపులో శివసత్తుల ఆటలు, పోతురాజుల విన్యాసాలు అందర్నీ అలరించాయి. ఆలయంలో అమ్మవార్లకు బోనాలు సమర్పించి ముక్కులు చెల్లించుకున్న మహిళలు అందర్నీ చల్లంగా చూడాలంటూ వేడుకున్నారు. అలాగే గ్రామస్తులంతా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తమ తమ భక్తిని చాటుకున్నారు. సాయంకాల సమయంలో ఈ బోనాల జాతర నిర్వహించడంతో గ్రామమంతా చీకటిలో దీప కాంతులతో శోభయమానంగా కనిపించింది.